VISALAANDHRA. VIJAYAWADA. Phone 376

Regd No. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 169 | విజయవాడ * 21-9-1965 మంగళవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 00
మూడు మాసాలు	7 · 75	8 50
ఒక మాసం	2: 65	2 90

టైము మార్పు
మా దుకాణం పని
ఉదయం 8 గం॥ నుంచి మధ్యాహ్నం 12 గం॥ వరకును
సా॥ నుంచి రాత్రి 8 గం॥ వరకును తెరచివుంచబడును.
మా అభిమానులు ఈ మార్పును గమనించ ప్రార్థన.
శ్రీ లక్ష్మి మెడికల్ స్టోర్సు,
బిషెంటు రోడ్డు - గవర్నరుపేట - విజయవాడ

బుధవారం మధ్యాహ్నానికి పోరాటం ఆపండి

భారత - పాకిస్తాన్ దేశాలను రెంటినీ ఆదేశిస్తూ భద్రతాసంఘం తీర్మానం

అనంతరం ఉభయ దేశాల సాయుధ బలాలు ఆగస్టు 5 కు పూర్వంగల స్థానాలకు నిష్క్రమించాలని స్పష్టీకరణ

భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12-30 గంటలకు భారత, పాకిస్తాన్ దేశాలు తమ పోరాటాన్ని విరమించాలని ఆదేశిస్తూ భద్రతాసంఘం నేడు తీర్మానించింది.

భద్రతా సంఘంలో నెదర్లాండ్స్ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఒక్క డోర్డాన్ మినహా మిగతా పది దేశాలు బలపర్చాయి.

పాకిస్తాన్ ప్రతినిధి ఈ తీర్మానానికి తన తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు. యుద్ధ విరమణను అంగీకరించని ఒక్క పాకిస్తాన్‌ను మాత్రమే ఈ తీర్మానంలో పోరాటాన్ని విరామించ వలసిందిగా డిమాండ్ చేయవలసి వుంటుందనిభారత ప్రతినిధి శ్రీ దాగా భద్రతాసంఘంలో ఉద్ఘాటించారు.

ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో డోర్డాన్ ప్రతినిధి గైర్హాజరయ్యారు.

బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలలోగా భారత పాకిస్తాన్ దేశాలు పోరాటాన్ని విరమించి తరువాత క్రమంగా తమ బలాలను ఆగస్టు 5 వ తేదీకి పూర్వం వున్న స్థానాలకు ఉపసంహరించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

బహుశ ప్రపంచంలోని 7 ఆధ్యాయాన్ని ప్రత్యేకంగా ఈ తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు.

ఈ యుద్ధం ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ఆపిట్టాలన్న ఆందోళనతో ప్రస్తావనగా ఈ తీర్మానం వెనుకగలదని తీర్మాన ప్రతిపాదకుడు నెదర్లాండ్స్ ప్రతినిధి వివరించారు.

ఈ తీర్మానంపై ఓటింగ్ జరగడానికి ముందు సమావేశంలో పాక్ ప్రతినిధి జఫార్ మాట్లాడుతూ, కాశ్మీరు ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే స్వేచ్ఛ ఒకటుంటే భద్రతా సంఘం కర్తవ్యమని నొక్కివక్కాణించారు.

ఈ తీర్మానానికి తన తీవ్ర అభ్యంతరాన్ని తెలుపుతూ, దానిని భద్రతాసంఘం తిరస్కరించాలని జఫార్ కోరారు.

ఒక్క డోర్డాన్ మినహా, భద్రతాసంఘ లో మిగతా పది దేశాల ప్రతినిధులు ఈ తీర్మానాన్ని బలపర్చారు. పోలీ, డోర్డాన్ ప్రతినిధి ఓటింగులో పాల్గొనలేదు.

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య కాశ్మీరు, తత్సంబంధమైన ఇతర అంశాలపై గల దీర్ఘకాల వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కోవడానికి ఆ రెండుదేశాల మధ్య పోరాడుపార్శ్వతైనంత రాయబారం మీద జరగాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

యుద్ధ విరమణను సమర్థించిన భారత దేశానికి మాత్రమే ఈతీర్మానాన్ని ఆక్షేపించటంలో అర్థముంటుంది. యుద్ధ విరమణకు ఇతరులు సమ్మతించని పాకిస్తాన్‌ను మాత్రమే ఈ తీర్మానాన్ని ఉద్దేశించ చేయాలని భారత ప్రతినిధి శ్రీ దాగా విమర్శించారు.

తాను భద్రతా సంఘంలో ప్రతిపాదించిన తీర్మానంలో పదాలకు ఇంతకుముందు భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానాలలోని పదాలకు కంటే మార్పుగావున్నట్లు నెదర్లాండ్స్ ప్రతినిధి తెలిపారు.

భారతదేశానికి చైనా జారీచేసిన హెచ్చరిక గురువారం పెకింగ్ ప్రభుత్వం బుధవారం ఆర్థరాత్రివరకు పాటించిన సంగతి పాఠకులకు విదితమే. ఆ గడువు పూర్తి కావడానికి పన్నెండు గంటల ముందూ భారత-పాకిస్తాన్ దేశాలు తమ పోరాటాన్ని విరమించాలని భద్రతాసంఘం నేడు ఆదేశించిన తీర్మానంలో గమనార్హం.

భద్రతాసంఘ చర్చలలో యుద్ధవిరమణను ఆపేస్తూ తీర్మానించడం ఇదే రెండవసారి.

1948 లో అరబ్-ఇజ్రాయిల్ యుద్ధం విరమించాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు.

న్యూయార్క్‌నుండి ఇంతకుపూర్వం వచ్చిన వార్తల ప్రకారం పోలియట్ విదేశాంగమంత్రి గ్రోమికో వచ్చేవరకు భద్రతాసంఘ సమావేశాన్ని వాయిదా వేయాలని పోలియట్ ప్రతినిధులను కోరినట్లు తెలుస్తున్నది.

గ్రోమికో రాత్రి న్యూయార్కు నగరం చేరారు. ఆయన భద్రతాసంఘంలో పోలియట్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

తీర్మానం పూర్తి పాఠం

భద్రతా సంఘం ఆమోదించిన తీర్మాన పూర్తి పాఠం ఇది:

భద్రతా సంఘం భారత - పాకిస్తాన్ ప్రశ్న ద్వారాలో ప్రధానకార్యక్రమ్ తాను ఆమోదించిన సంప్రదింపులపై సమర్పించిన నివేదికను పరిశీలించిన విషయాన్ని, సెప్టెంబరు 4, 6 తేదీలలో భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానాలలోని

(మిగత 2 వ పేజీలో)

తీర్మానానికి పాక్ తీవ్ర అభ్యంతరం

ఐ. ఎ. న. న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12-36 గంటలకు భారత, పాకిస్తాన్ దేశాలు తమ పోరాటాన్ని విరమించాలని ఆదేశిస్తూ భద్రతాసంఘం నేడు తీర్మానించింది.

భద్రతా సంఘంలో నెదర్లాండ్స్ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఒక్క డోర్డాన్ మినహా మిగతా పది దేశాలు బలపర్చాయి.

పాకిస్తాన్ ప్రతినిధి ఈ తీర్మానానికి తన తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు. యుద్ధ విరమణను అంగీకరించని ఒక్క పాకిస్తాన్‌ను మాత్రమే ఈ తీర్మానంలో పోరాటాన్ని విరామించ వలసిందిగా డిమాండ్ చేయవలసి వుంటుందనిభారత ప్రతినిధి శ్రీ దాగా భద్రతాసంఘంలో ఉద్ఘాటించారు.

ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో డోర్డాన్ ప్రతినిధి గైర్హాజరయ్యారు.

బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలలోగా భారత పాకిస్తాన్ దేశాలు పోరాటాన్ని విరమించి తరువాత క్రమంగా తమ బలాలను ఆగస్టు 5 వ తేదీకి పూర్వం వున్న స్థానాలకు ఉపసంహరించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

బహుశ ప్రపంచంలోని 7 ఆధ్యాయాన్ని ప్రత్యేకంగా ఈ తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు.

ఈ యుద్ధం ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ఆపిట్టాలన్న ఆందోళనతో ప్రస్తావనగా ఈ తీర్మానం వెనుకగలదని తీర్మాన ప్రతిపాదకుడు నెదర్లాండ్స్ ప్రతినిధి వివరించారు.

ఈ తీర్మానంపై ఓటింగ్ జరగడానికి ముందు సమావేశంలో పాక్ ప్రతినిధి జఫార్ మాట్లాడుతూ, కాశ్మీరు ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే స్వేచ్ఛ ఒకటుంటే భద్రతా సంఘం కర్తవ్యమని నొక్కివక్కాణించారు.

ఈ తీర్మానానికి తన తీవ్ర అభ్యంతరాన్ని తెలుపుతూ, దానిని భద్రతాసంఘం తిరస్కరించాలని జఫార్ కోరారు.

ఒక్క డోర్డాన్ మినహా, భద్రతాసంఘ లో మిగతా పది దేశాల ప్రతినిధులు ఈ తీర్మానాన్ని బలపర్చారు. పోలీ, డోర్డాన్ ప్రతినిధి ఓటింగులో పాల్గొనలేదు.

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య కాశ్మీరు, తత్సంబంధమైన ఇతర అంశాలపై గల దీర్ఘకాల వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కోవడానికి ఆ రెండుదేశాల మధ్య పోరాడుపార్శ్వతైనంత రాయబారం మీద జరగాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

యుద్ధ విరమణను సమర్థించిన భారత దేశానికి మాత్రమే ఈతీర్మానాన్ని ఆక్షేపించటంలో అర్థముంటుంది. యుద్ధ విరమణకు ఇతరులు సమ్మతించని పాకిస్తాన్‌ను మాత్రమే ఈ తీర్మానాన్ని ఉద్దేశించ చేయాలని భారత ప్రతినిధి శ్రీ దాగా విమర్శించారు.

తాను భద్రతా సంఘంలో ప్రతిపాదించిన తీర్మానంలో పదాలకు ఇంతకుముందు భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానాలలోని పదాలకు కంటే మార్పుగావున్నట్లు నెదర్లాండ్స్ ప్రతినిధి తెలిపారు.

భారతదేశానికి చైనా జారీచేసిన హెచ్చరిక గురువారం పెకింగ్ ప్రభుత్వం బుధవారం ఆర్థరాత్రివరకు పాటించిన సంగతి పాఠకులకు విదితమే. ఆ గడువు పూర్తి కావడానికి పన్నెండు గంటల ముందూ భారత-పాకిస్తాన్ దేశాలు తమ పోరాటాన్ని విరమించాలని భద్రతాసంఘం నేడు ఆదేశించిన తీర్మానంలో గమనార్హం.

భద్రతాసంఘ చర్చలలో యుద్ధవిరమణను ఆపేస్తూ తీర్మానించడం ఇదే రెండవసారి.

పాక్ అగ్నివర్షానికి ప్రాచీన క్రైస్తవచర్చి పూర్తిగా ధ్వంసం

అంబాలా, సెప్టెంబరు 19

భారత దేశంలో అత్యంత పురాతన క్రైస్తవ చర్చిలలో ఒకటైన "సెంట్ పాల్ కాథ్రల్" పై పాక్ విమానాలు నేడు 1000 పౌండ్ల బాంబుల వర్షం కురిపించి దానిని పూర్తిగా నేలమట్టం చేశాయి.

అంబాలా కంటోన్మెంట్ ప్రాంతంలో గల ఈ చర్చి పూర్తిగా శిథిలమై పోయిందని, ఈ దృశ్యం కడు విదారకంగా వున్నదని పి.టి.ఐ. ప్రత్యేక విలేకరి వర్ణిస్తున్నాడు.

ఈ చర్చి ధ్వంసమైనదని తెలియగానే అమృతసర్ బిషప్ రెవరెండ్ డబ్ల్యు. సి. ఆనంద్ అంబాలాకు వెళ్ళి శిథిలమైపోయిన చర్చిని చూసినవిమ్మట, నా హృదయం వ్రయ్యలై పోయింది. దేవుని ఆలయాన్ని బుద్ధిపూర్వకంగా ధ్వంసం చేయడం మహాపాపమని అని వ్యాఖ్యానించారు.

చర్చిపై దున్న ఉదయం పాక్ విమానాలు బాంబులవేర్పు కొంత నష్టం కలుగజేశాయి. మళ్ళీ ఈవేళ తెల్లవారుజామున దాడిచేసి ఈ చర్చిని పూర్తిగా ధ్వంసం చేశాయి.

పాకిస్తాన్ విమానాలు వేసిన భారీ బాంబుల వల్ల నేలపై 20 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతుగల గుంటలు ఏర్పడ్డాయి.

గుజరాత్ ముఖ్యమంత్రి విమానంకూల్చివేత

కచ్ సరిహద్దులో శత్రువు కిరాతకచర్యకు

బల్వంతరాయ్ మెహతా, ఆయనసతీమణితోసహా ఎనిమిదిమంది దుర్మరణం

అహమ్మదాబాద్, సెప్టెంబరు 20

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా బృందం ప్రయాణిస్తున్న విమానాన్ని కచ్ ప్రాంతంపై గురుతెలియని శత్రువిమానాలు కాల్పులు జరిపి కూల్చివేశాయని గుజరాత్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ ప్రమాదంలో శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి, విమాన చోదకునితోసహా మొత్తం 8 మంది మృతిచెందారు.

గుజరాత్ ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న విమానం చాలా క్రింద్గా ఎగురుతూవుండడం, శేడు గుర్తుతెలియని విమానాలు దానిపైగా ఎగురుతూ దానిని వెన్నంటి తరుముతూ వుండడం ఈ ప్రాంతంలోని గ్రామీణులు చూశారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఒక్కసారిగా తెలియని విమానం క్రింద్గావచ్చి ముఖ్యమంత్రి విమానంపై కాల్పులు జరిపి మళ్ళీ పాకిస్తాన్‌లోని బాదిన్ దిశగా వెళ్ళిపోయింది.

కొన్ని తుపాకిగుండు కొన్నిముక్కలు కూలిపోయిన విమానశిథిలాల్లో దొరికాయి. దూరానికి 60 మైళ్ళ దూరంలో కచ్ జిల్లాలోని నలియా శిథిలాలలోని సమీప గ్రామం సమీపంలో గుజరాత్ ముఖ్యమంత్రి విమానం కూలిపోయి దగ్ధమైంది.

ఈ విమానంలో ఐదుగురు గుజరాతీయులు ప్రయాణిస్తున్నట్లు ముందు పేర్కొన్నారు. కానీ వీరు ఐదుగురు కాదని ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారని అధికారులు నేటి ఉదయం వెల్లడించారు.

ఈ విమానంలో ప్రయాణిస్తున్న వారిలో శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి వరోజబెన్, స్థానిక పార్లమెంటు సభ్యుడు, ఒక రక్షణశాఖవారు. ముఖ్యమంత్రి ఆంతరంగికోద్యోగి, ముగ్గురు వైమానిక సిబ్బంది వున్నారనీ, వీరు ఎనిమిదిమంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారని తెలిపారు.

కొన్ని మృతదేహాలు గుర్తించ శక్యం కానంతగా ఛిన్నాభిన్నమయ్యాయి.

రెండు ఇంజన్లుగల ఈ విమానం బొంబాయి నుండి అందమైన మీద ఇక్కడికి వచ్చింది. గుజరాత్ ముఖ్యమంత్రి బృందాన్ని రేడుకొని సాయంత్రం 2.15 నిముషాలకు అహమ్మదాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరింది.

ద్వారకా: సౌరాష్ట్ర ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్ దాడుల మూలంగా నష్టపడిన ప్రాంతాలను పర్యటించారని ముఖ్యమంత్రి బృందం ఈ ప్రయాణం చేపట్టినది.

ఈ ప్రాంతానికి వెళ్ళేముందు ఈ విమానం అహమ్మదాబాద్‌నుండి మధ్యాహ్నం బయలు దేరి వెళ్ళింది. సాయంత్రం 4.30 గంటలకు ఇది మిఠాపూర్‌కు చేరింది. రాత్రి గడ్డం చేరలేదు. దర్యాప్తు జరగా సాయంత్రం 4½ గంటలమధ్య బాదిన 60 మైళ్ళ దూరంలోని కచ్‌జిల్లా నలియా సమీపం శత్రువిమానాలు కాల్పులు జరిపి తరిమి వెళ్ళాయని తెలిపింది.

ఈ విమానం కూలిపడటానికి గత రాత్రి ప్రొద్దుమీ సమావేశం అ దజంలోనే ఈదుర్ఘటనజరిగినప్రాంతానికి వెళ్ళి దర్యాప్తు జరపవలసినదిగా అధికారులు వల్లభభాయి పటేల్‌కు ఆదేశించారు.

ఈ అధికారుల పంపిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం నేటి ఉదయం ఈ ప్రకటన చేసినట్లు దాదాపుగ తెలుస్తున్నది.

లోక్‌సభ సంతాపం

గుజరాత్ ముఖ్యమంత్రి, ఆయన సతీమణి దుర్మరణంపట్ల లోక్‌సభ నేడు ప్రగాఢసంతాపం తెలిపింది.

ఆయన విమానం కూలిపోవడానికి శత్రు దుర్య కారణమైన పక్షంలో అది "అనాగరికమైన హీనతుల్య దుర్య" అని లోక్‌సభ సభ్యులు పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి, తదితర నాయకులు శ్రీ బల్వంతరాయ్ మెహతా నేవలను స్మరించి ఆయన వీరమరణం పొందారని అన్నారు.

నేటి ఉదయం పార్లమెంటు సమావేశం ప్రారంభం కాగానే ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి దిగ్భ్రాంతితో ఇలా ప్రకటించారు.

"మన ప్రియమైన సహచరులలో ఒకరైన శ్రీ బల్వంతరాయ్ మెహతా మరణవార్త విని మనం తీవ్రమైన ఆవేదనకి లోనయ్యాం. శ్రీ మెహతా, ఆయన సతీమణి అత్యంత దారుణమైన పరిస్థితులలో మరణించారు. మన మీదున్న ఉన్నతగురించి తుదివిన్నయానకిలేదు. అయినా ఈ విమానాన్ని శత్రువులుకూల్చారని వార్తలు తెలుపుతున్నాయి. గుజరాత్ ప్రభుత్వం ఆలానే ప్రకటించింది. తన దర్యాప్తు నిర్వహిస్తూ ఆయన మరణించారు. అనంతరమైతే శత్రువుతో పోరాడటంలో ఇలాంటి దారుణ ఎదుర్కొనడానికి మనందరం సిద్ధంగా వుండాలి" అని ఆయన అన్నారు.

కాలంమారినా కథ మారలేదు !

ప్రవాహం ఎగువభాగాన నీరు త్రాగుతున్న తోడేలు తనకు దిగువభాగాన వున్న గొర్రెపిల్లను ఉద్దేశించి "నేను త్రాగేనీటిని ఎంగిలి చేస్తున్నావ్? కనుక నిన్ను చంపేశాను" అని శ్రీముఖం జారీచేసింది. "అదేమిటిస్వామీ! తమరేమో ప్రవాహం ఎగువభాగాన వున్నారు. దిగువభాగాన నేను ఉన్నాను. మీరు త్రాగే నీటిని నేను ఎంగిలి చేయటమేమిటి? నన్ను చంపడానికి మీకు ఇంతకంటే చవుకదారు సాకు దొరకలేదా?" అని గొర్రెపిల్ల అమాయకంగా ప్రశ్నించింది.

ఇది మన ప్రాచీనగాథ. కాలంమారినా కథమారలేదు. ఈ నాటిదైనా ప్రవర్తన అచ్చంగా ఆ నాటి తోడేలు ప్రవర్తనను పోలివున్నది.

శ్రీ శాస్త్రి, అయూబ్‌లకు కోసిగిన్ ఆహ్వానం

శాంతి సంప్రతింపులకై సోవియట్‌లో సమావేశం జరుపుకోవలసిందిగా సూచన

మాస్కో, సెప్టెంబరు 19

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య శాంతిని తిరిగి నెలకొల్పే విషయంపై చర్చించుకొనేందుకు తమ దేశంలో సమావేశం కావలసిందిగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు, ప్రధానిశాస్త్రికి సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ప్రతిపాదించారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ గడువు కోరినట్లయితే కోసిగిన్‌కూడా ఈసమావేశంలో పాల్గొనగలరు"నని టాస్ తెలిపింది.

ప్రధాని శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ లకు కోసిగిన్ పంపిన లేఖల పూర్తిపాఠాన్ని సోమవారం ప్రచురించవచ్చునని "టాస్" తెలిపింది.

ఢాకా, టాస్ నాయకులిద్దరూ ఉపఖండ కాల్పుల్లో కలవచ్చునని ఈ లేఖల్లో సూచించారు. ఇదివరకే భారత, పాక్ నాయకులిద్దరూ పరస్పరం సోవియట్‌లో పర్యటించి సమస్య ఉపఖండపరిధిలో పరిష్కరించారు.

మధ్య ఆసియా నివేదికలో అత్యంత సన్నిహితమైన ఉజ్బెకిస్తాన్ ముఖ్యపట్టణం తాష్కెంట్‌లో భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సమావేశం జరుపుకోవలసిందని కోసిగిన్ తన ప్రతిపాదనలో సూచించారు.

ఈ ఉదయం నాయకులూ రోజు చివరి యూనియన్‌కు తమ పర్యటన సందర్భంలో ఈ ప్రాంతాన్ని సందర్శించారు.

ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్, తాష్కెంట్ నగరం భారతీయ ఉపఖండంలో పురాతన కాలంనుండి సాంస్కృతిక సంబంధాలు కలిగి వున్నాయి.

అంతేగాక ఉజ్బెకిస్తాన్ భారత సోవియట్ మైత్రికి అంకితంచేయబడిందనే తరచుగా సమావేశాలలో చెప్పుకొంటూవు.

భారతదేశ రాష్ట్రం ఉమ్మడి కార్యకలాపాలకు ఉద్దేశించిన 14 కలో మీటర్ల దూరంలో మాత్రమే వున్నది.

సోవియట్ భారత సరిహద్దులను మధ్య ఆఫ్ఘనిస్తాన్‌ను తెలిసిన కొద్ది భాగం తెలుపు సరిహద్దులను చేరుతున్నది.

భారత - పాక్ సంఘర్షణ సరిహద్దులు సోవియట్ ఆసియాలోని ఆదేశాలకు అనిస్తే ఉపయోగించవలసిన ఈ నెల 4 వ తేదీన కోసిగిన్ ఉపయుక్తదేశాలూ లేఖలు రాసిన అనంతరం ఈ సమావేశం సోవియట్ యూనియన్ తన సహకారాన్ని ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నదని సోవియట్ యూనియన్ తెలుపుతూ ప్రకటించింది.

భారత దూరప్రాచ్యంలో రష్యా మధ్యస్థ యిదని చైనా అభిప్రాయం ఈ ఎదిరించిన రాష్ట్రం చేయగానికి ప్రయత్నించడాన్ని మాస్కోలో నిరోధించడానికి భారత పాక్ సంఘర్షణ సత్వర పరిష్కారానికి సోవియట్ ప్రయత్నించడమే ఈ పర్యటనకి దారితీశాయని.

శ్రీ శాస్త్రి, అయూబ్‌ల సమావేశం తాష్కెంట్‌లో జరిగే తేదీ వారికి అంగీకారమైతే ఏ ప్రాంతంలోనైనాగాని జరుపుకోవచ్చునని కోసిగిన్ ప్రకటించినట్లు అధికారస్థాయివారు ఇస్తున్నారు.

గత సోమవారం సోవియట్ పెకింగ్‌కు చేసిన తీవ్ర హెచ్చరికలో భారత పాక్ సంఘర్షణను ప్రస్తావించేటప్పుడు కశ్మీరు సమస్యను కేంద్రంగా ఖండించింది.

"అన్నిటికీ ఆద్యంతం పోనేవారెవరన్నా

(మిగతా 6 వ పేజీలో)

సియాల్‌కోట్ చాప్‌రర్ రోడ్డు మన స్వాధీనం

సియాల్‌కోట్, సెప్టెంబరు 19

తిరిగి పూర్ ప్రాంతంలోని సియాల్‌కోట్ చాప్‌రర్‌రోడ్డుపైగల మూడు పాకిస్తాని స్థావరాలను దారితీయ దళాలు నేడుదయం విజయవంతంగా ఆక్రమించేశాయి.

భారత భూభాగంలోకి దొచ్చుకురావడానికి ఈ రోడ్డును పాకిస్తానీలు వినియోగిస్తున్నాయి.

చాప్‌రర్ సియాల్‌కోట్‌కు ఈశాన్యంగా 15 మైళ్ళలోవుంది. భారత-పాక్ దేశాల మధ్యగల అంతర్జాతీయ సరిహద్దుకు ఇది మూడు మైళ్ళలోవుంది.

కాశ్మీరులోని అఖ్నూర్‌కు చాప్‌రర్ దగ్గరగా వుంది.

ఈ రోడ్డుపైగల మూడు స్థావరాలను పట్టుకోవడానికి జరిగిన పోరాటంలో నాలు పాకిస్తాన్ టాంకులు మన సైనికులు ధ్వంసం చేశారు. మన టాంకు ఒకటి ధ్వంసమయిపోయింది. కలుపుకు పాక్ సైనికులు మరణించారు.

యుద్ధరంగ తాజాపరిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

సియాల్‌కోట్ ప్రాంతంలోఇరు రంగాలలో పోరాటాలు తీవ్రమయ్యాయి.

గత 10 రోజులలోపు పదాతిదళాలు ఇరువైపుల వి ఆయుధాలను సాధించి సియాల్‌కోట్ రంగంలోని పాక్ బలాలు మూలంగా ఉధృతమైన ప్రయత్నం కొనసాగిస్తున్నాయి.

ఈ ప్రయత్నాన్ని నివారించడానికి మన వీరులు ఆప్రాంతంలో తరలివెళ్ళాయి.

ఆదివారం నిన్న జరిగిన పోరాటంలో మన "నాట్" విమానం కూలిపోయింది. విమాన చోదకుడు క్షేమంగా బయటపడ్డాడు. ఈ నెల 17 న దాడి చేసింది. ఈ దాడిని మన సేన జయప్రదంగా ప్రతిఘటించింది.

జమ్మూ - సియాల్‌కోట్ సరిహద్దులో కొన్ని ప్రాంతాలను భారతబలాలు గెలిచి 37 పాక్ సైనికుల ప్రాణం తీశాయనీ, అనేక మంది క్షతగాత్రులు, తేలికరకం మరుగుపాకులు; ఫెరోగన్స్, రైఫిళ్ళు, టాంకు నిర్వంసక అయుధాలను వశం చేసుకున్నారు.

మరో శత్రు సమవను ధ్వంసం చేశాయి.

కాశ్మీర్ రంగంలో మన సేనలు పురోగమించి కొన్ని విజయాలను సాధించాయి.

తేరా బాబానక్ రంగంలో మనసేన ముందుకు పురోగమిస్తున్నది.

పంజాబ్ ప్రాంతంలో కేంద్రీకరించి వున్న పాక్ శతబాలను మన బలాలు వెనక 6 వాక్ బాంబులను ధ్వంసం చేసింది.

పాకిస్తాన్ వాయువ్యంగా ప్రధాన పూంచ్ పట్టణం ఆక్రమించి గ్రామ పరిసరాలలో మన సైన్యం పాక్ సేన ఈ నెల 17 న దాడి చేసింది. ఈ దాడిని మన సేన జయప్రదంగా ప్రతిఘటించి కొట్టివేసింది.

జమ్మూ - సియాల్‌కోట్ సరిహద్దులో కొన్ని ప్రాంతాలను భారతబలాలు గెలిచి 37 పాక్ సైనికుల ప్రాణం తీశాయనీ, అనేక మంది క్షతగాత్రులు, తేలికరకం మరుగుపాకులు; ఫెరోగన్స్, రైఫిళ్ళు, టాంకు నిర్వంసక అయుధాలను వశం చేసుకున్నారు.

చైనా కవ్వింపు కాల్పులు

సిక్కిం సరిహద్దుకు సేనలు సమీపించినట్లు వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

సిక్కిం - టిబెటు సరిహద్దులలో దాదాపు రెండు వేలమంది వున్న చైనా సైనికులు నేడు భారతీయ గస్తీ దళాలను కవ్వించేలాగు నాథులా-సిక్కిం సరిహద్దులలో కాల్పులు జరిపారు.

భారతీయ బలగాలు మాత్రం దీనికి రెచ్చిపోకుండా తమ సరిహద్దుల్లో మాత్రమే వున్నాయి. వారు తిరిగి కాల్పులు జరపలేదు.

చైనా సేనలు సిక్కిం సరిహద్దులోని కనుము లన్నింటికీ అంచేసరగా వచ్చినట్లు దాదా సమాచారం తెలుపుతున్నది. కొన్ని ప్రాంతాలలో వారు రంధరాలు త్రవ్వుతూ వుండటం గోచరిస్తున్నది.

చాలా చోట్ల ప్రాంతాలలోనూ అక్కడ లోని ఉన్నంత ప్రాంతాలలోనూ దాదా చైనా సైనికులు చొచ్చుకుని వున్నారు.

సిక్కిం సరిహద్దులో పర్వత శ్రేణులు ఉన్నట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించినదని అమెరికా వార్తాసంస్థనే ప్రకారం అచ్చటి చైనా సైనికులు గుర్తించారు. ఈ సమాచారం ప్రకారం ఈ సైనికులు ఆకస్మికంగా ప్రత్యక్షమయినట్లు తెలుస్తున్నది.

చైనా సైనికులు మనసేనను కవ్వించడానికి దురాక్రమణకు పాల్పడుతూ, అయితే మన సేన తిరిగి కాల్పులు జరపలేదని వార్త తెలిపింది.

మనసేన సిక్కిం సరిహద్దులోనే వున్నది సరిహద్దు దాటి వెళ్ళలేదని తెలుస్తున్నది.

ఇక్కడి ప్రాంతంలో 50 మంది చైనా సైనికులు గస్తీదళాన్ని కవ్వించారు.

దాదాపు సిక్కిం సరిహద్దులోని మన ప్రాంతాలపై చైనా సైనికులు గతరాత్రి కాల్పులు జరిపారని, తిరిగి నేటి ఉదయం టాంగ్‌మార్ ప్రాంతంపై కాల్పులు జరిపారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

చైనా దూకుడుతనంలో భారత సేన అత్యంతగా ప్రదర్శించినదని పెకింగ్ రేడియో చేసిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. కవ్వింపు చర్యలలో పాల్గొంటున్నది చైనా వారే నని ఆయన అన్నారు.

సరిహద్దు పరిస్థితిపై లోక్ సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

సరిహద్దు పరిస్థితి గురించి భారత ప్రధాని శ్రీ శాస్త్రి నేడు సాయంత్రం 4.30 గంటలకు పార్లమెంటులో ప్రకటన చేస్తారు.

కేంద్ర మంత్రిమండల అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

చైనా ప్రేరేపిత గిరిజన పెండర్పాన్ని గురించి చర్చించే నిమిత్తం కేంద్ర మంత్రి మండల అత్యవసర కమిటీ నేటి ఉదయం ఇక్కడ సమావేశమైంది.

చైనా-సిక్కిం సరిహద్దులో భారతదేశం సైనిక స్థావరాలు నిర్మించడం ఆపేయాలని చీనా ప్రధాని చౌ ఎన్ లాయ్ ఈ నెల 22 వ తేదీ అర్ధరాత్రివరకూ తాము గడువు నిర్ణయించినట్లు చైనా ప్రేరేపితులు పేర్కొన్నట్లు సమాచారం పరిశీలనలో ఉన్నదని తెలుస్తున్నది.

విశాలాంధ్ర

ఆంగ్లో-అమెరికన్ల కుట్ర

భారతదేశం నేడొక అగ్నిపరీక్ష నెదుర్కొంటున్నది

చైనా చేసిన తుది హెచ్చరికగడువు మరో మూడురోజులు పొడిగించబడింది. చైనా దాడి ప్రమాదం తొలగిపోలేదు. వాయిదా పడది.

తనకుతానై చేసిన సంయుక్తపర్యవేక్షణ ప్రతిపాదనను చైనా ఉపసంహరించుకోవడంలోనే చైనా దుర్బుద్ధి ద్యోతకమౌతున్నది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో భారత దేశం ఆ ప్రతిపాదనకు అంగీకరించింది. సమస్యను పరిష్కరించుకోవటంకాక, ఆసాకుతో భారత దేశంపై వత్తిడి చేయటమే చైనా ఉద్దేశమని పై ప్రతిపాదనను ఉపసంహరించుకోవటం ద్వారా నేడు మరొకసారి వ్యక్తమైంది.

ఏకపక్ష చర్యకు చైనా తలపడుతున్నది. తన దృష్టిలో సైనికంగా బలహీనంగా కనపడే పొరుగు రాజ్యాలను బెదిరించి, భయభ్రాంతులనిచేసి, లొంగతీసుకోవాలనే దౌర్జన్య పద్ధతులను చైనా అవలంబిస్తున్నది. కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ గొంతెమ్మ కోర్కెలకు భారతదేశం అంగీకరించేటట్లు చేయాలనేదురుద్దేశంతోనే ఇదంతా జరుగుతున్నది

ఇట్టి క్లిష్టపరిస్థితులలో భద్రతా సంఘం, యుద్ధవిరమణ ప్రతిపాదనలపై చర్చలు జరుపుతున్నది. ఈ చర్చలలో బ్రిటిష్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్రోహ వైఖరి అతి స్పష్టంగా ద్యోతకమౌతున్నది.

యుద్ధ విరమణనుంచి సంపటంగాని, ఆర్థిక అంశాల ప్రస్తావనగాని కూడాదని సోవియట్, ఫ్రాన్సు, మలేషియాలు స్పష్టంచేశాయి.

యుద్ధవిరమణతోపాటు రాజకీయ అంశాలను తీర్మానంలో చేర్చాలని బ్రిటన్ పట్టుదలగాఉంది. అమెరికాను కూడా అందుకు ఒప్పించింది. ఆ విధంగా, బ్రిటన్, అమెరికాలు రెండు కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ కోర్కెను భారతదేశంచే అంగీకరింపచేయాలని మరొకసారి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయి.

చైనా బెదిరింపును ఇందుకు వారు వినియోగించుకుంటున్నారు.

పాకిస్తాన్ అంటు బ్రిటిషుసామ్రాజ్యవాదుల సృష్టి. ద్విజాతి సిద్ధాంతానికి పాలుపోసి మహా విషసర్పంగా పెంచి చివరకు భారతదేశాన్ని విభజించింది బ్రిటన్. కాశ్మీరులో పాకిస్తాన్ దాడిమూకలను తరిమివేసున్న భారత సైనికులను ఆపి ఈ సమస్యను భద్రతా సంఘానికి నివేదింపచేసి 18 నెలపాటు ఈ విషయం అపరిష్కృతంగా ఉంచింది బ్రిటన్.

కచ్‌పైన, ఇప్పుడు కాశ్మీరుపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణల సందర్భంలో బ్రిటిష్ పత్రికలు హెచ్చుగా ఇప్పటికి పాకిస్తాన్ వాదనలనే బలపరుస్తున్నాయి.

భారత పాకిస్తాన్‌లకు రెంటికి ఆయుధాలరవాణాను నిషేధిస్తున్నట్లు పైకి ప్రకటిస్తూ మరొకవైపున నాటో సభ్యదేశాలైన టర్కీ, ఇరాన్‌లచే పాకిస్తాన్‌కు సహాయం ఇప్పిస్తున్నది బ్రిటన్

భారతదేశానికి రానున్న సైనిక ఆర్డర్లను మాత్రం నిలుపుదల చేసి, పాకిస్తాన్‌కు వెళుతున్న సైనిక అర్డర్లపై ఎటి ఆంక్ష విధించని బ్రిటన్ మైనం ఇటీవలనే వెలడైంది.

మొదట్లో పాకిస్తాన్ వాదనను బలపరచిన మలేషియా ఇప్పుడు తన పొరపాటునుగుర్తించింది. యుద్ధవిరమణకు భారతదేశం ఇదివరకే అంగీకరించింది, కనుక ఇక పాకిస్తానుని యుద్ధ విరమణ చేయవలసిందిగా కోరటం మాత్రమే జరగాలని మలేషియా ప్రతినిధి వాదించాడు. కాశ్మీర్ సమస్యను ఏమాత్రం లోపం లేకుండా, యుద్ధవిరమణ సాధించడం మాత్రమే ప్రస్తుత కర్తవ్యమని సోవియట్ ప్రతినిధి నృపం చేశారు ముఖముఖి చర్చలద్వారా, ప్రధాని శాస్త్రి, అయూబ్‌ఖాన్‌లు సమస్యను పరిష్కరించుకోవాలని, అందుకుగాను వారుభయులూ, సోవియట్ ప్రభుత్వం సహకారంతో సమావేశం కావలసిందిగా కూడా సోవియట్ ప్రధాని కోసిగిన్ ఆహ్వానించాడు.

తాజావార్తల ననుసరించి బుధవారం మధ్యాహ్నం 12-30 లోగా భారత పాకిస్తాన్లు రెండూపోరాటాన్ని విరమించాలని ఆ దేశిస్తూ భద్రతా మండలి తీర్మానించింది.

ఈ క్లిష్టసమయంలో భారతదేశానికి నిజమైన మిత్రులెవరో శత్రులెవరో స్పష్టంగా తేలిపోతున్నది

పాకిస్తాన్, చైనాలు రెండూ ఒక పథకం ప్రకారం భారతదేశంపై సైనిక చర్యలు జరిపే యత్నంలో ఉన్నాయి ఇద్దరూ తోడుపోంగలని రుజువైంది

బ్రిటన్, భారత - పాకిస్తాన్‌లకు రెంటికి మిత్రుడనని నటిస్తూనే పాకిస్తాన్‌ను బాహాటంగా బలపరుస్తున్నది కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ అడుగు జాడలలోనే కొంచెం తేడాతో అమెరికా నడుస్తున్నది.

ఒక్క సోవియట్ యూనియన్ మాత్రమే భారతదేశానికి నిజమైన మిత్రుడుగానిరూపించుకున్నది భారత పాకిస్తాన్లమధ్య సైనిక చర్యలు విస్తరించటం ప్రమాదకరమని వాటిని ఆపు చేయవలెనని ఒకవైపున నిరంతరం స్పష్టం చేస్తూనే, కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వం మెడలు వంచాలనే సామ్రాజ్యవాదుల కుట్రలను నిరంతరం వ్యతిరేకిస్తున్నది. చైనా భారతదేశాని కిస్తున్న తుది హెచ్చరికలన్నిటినీ శ్రద్ధగా గమనిస్తున్నది భారత దేశ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవద్దని చైనా ఇండోనేషియాలు రెంటికీ స్పష్టంగా తెలియ జేసింది. ఎటి పరిస్థితులలోనైనా భారతదేశానికి తమ ఆయుధ సహాయం కొనసాగుతూనే ఉంటుందని కూడా తెలియజేసింది.

పాకిస్తాన్, చైనాలనైకవ ర్తిడిని వినియోగించుకుని బ్రిటన్ రాజకీయ వత్తిడిప్రయోగిస్తున్నదన్నట్లు బ్రిటన్‌ను భారతదేశం తనశత్రువుగా పరిగణించాలి, పాకిస్తాన్, చైనాలు రెండు వైపులా సైనిక చర్యలు ప్రారంభించినా, ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వుంది. అదే సమయంలో ఆంగ్లో - అమెరికన్ల రాజకీయ కుట్రలనుకూడా ఎదిరించటానికి సన్నద్ధమై వుంది.

ఈ అగ్నిపరీక్షనుండి భారతదేశం జయప్రదంగా బయటపడటం ఖాయం.

కాగా బ్రిటన్ విద్రోహాన్ని గుర్తించటం మాత్రం అవసరం

బ్రిటిష్ కామన్వెల్తు సభ్యత్వం వలన భారతదేశానికి ఏ ఒక్క ప్రయోజనమూ లేకపోగా అన్నీ అనర్థాలే జరుగుతున్న విషయం అనునిత్యం స్పష్టమౌతున్నది. కనుక బ్రిటిష్ కామన్వెల్తు నుండి భారతదేశం నిష్క్రమించటం అవసరం ఈ కోర్కెను తెచ్చు వర్గాలనుండి, ఇంతవరకూ కామన్వెల్తుపట మోజు పెట్టుకున్న వర్గా నుండి కూడా వ్యక్తమౌతున్నది. ఇది మనవాదం.

తెరవెనుక భాగోతం

బ్రిటన్ శకుని పాత్ర

ఢిల్లీ, సెప్టెంబరు 19

కచ్ వ్యవహారంలో శల్యసారథ్యం వహించిన బ్రిటన్ ఇప్పుడు భద్రతా మండలిలో శకుని పాత్ర వహిస్తున్నది.

భారతదేశానికి రానున్న మన్నులం గడువును చైనా పొడిగించినప్పటికి పరిస్థితి ప్రమాదకరమేనని అమెరికా ముఖ్య ప్రతినిధి గోల్డ్‌బర్గ్ ప్రకటించాడు.

పాకిస్తాన్ జరిపిన దుస్సాహసికచర్య పూర్తిగా విఫలం కావడంతో, ఆ యుద్ధమును ఎలాగైనా ఈ ఉపఖండపు పరిధిలో, దానివద్దకు కాపాడడంకోసం, భారతదేశాన్ని యిరకాటంలో పెట్టడంకోసం, కాశ్మీర్‌లో జనాభ్యాసేకరణ సూత్రాన్ని ఎలాగైనా భద్రతా సంఘ తీర్మానం మీద కొన్నాళ్ళు వదలకోసం బ్రిటిష్ ప్రతినిధి తెర వెనుక వుండి పెద్ద నాటకం ఆడుతున్నాడని ఇక్కడి దౌత్యవర్గాలవారు వెలిస్తున్నారు.

అయితే, బ్రిటిషు వర్గాలన్నా సోవియట్ యూనియన్, మలేషియా దేశాలు గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి.

వెంటనే యుద్ధ విరమణ జరగాలని డిమాండ్ చేసే తీర్మానంలో ఎలాటి మార్పులు ఉపయోగించాలన్న విషయంపై యిప్పుడు తెరవెనుక చర్చలలోపాడ వివాదాలు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

భారత,పాకిస్తాన్ సంప్రదింపులు, భారతదేశానికి చైనా జారీ చేసిన "త్రిముఖం" గడువు ముగియడానికి ముందుగానే భద్రతా సంఘం తీర్మానం ఆమోదించాలన్న వైఖరిని అమెరికా తీసుకొనబోతున్నట్లు "వాషింగ్టన్‌పోస్టు" ప్రత్యేక విలేకరి తెలుపుతున్నాడు.

భారత, పాకిస్తాన్ సంప్రదింపు వెంటనే విఫలమైపోవాలని అమెరికా, సోవియట్ యూనియన్ దేశాలు రెండూ కోరుతున్నప్పటికి ఈ రెండు దేశాల దృష్టి, ప్రయోజనాలు భిన్నంగా వున్నవన్న సంగతిని వాషింగ్టన్ పాలకులు గుర్తించి, తదనుగుణంగా వ్యవహరిస్తున్నారట.

ఉదాహరణకు కాశ్మీరు వ్యవహారంలో బ్రాసను యిరికించాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నాన్ని సోవియట్ వ్యతిరేకిస్తున్నదని ఆ విలేకరి వివరించాడు.

భద్రతా సంఘంలో ప్రతిపాదించడానికి ఉద్దేశించిన తీర్మానం కొత్త ముసాయిదా ఒకటి ఇప్పుడు తయారైనదనీ, దానిని భద్రతా సంఘ సభ్యులకు పంపిపెట్టారని రాయిటర్ విలేకరి రాస్తున్నాడు.

ఆ తీర్మానం యుద్ధ విరమణకు భారత దేశం బేషరతుగా సమ్మతించినదని, పాకిస్తాన్ "సూత్రప్రాయ"గా అంగీకరించినదనే అంశాలను జోడించాలని సోవియట్ కోరుతున్నది. కాగా దీనికి ఫ్రాన్సు వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తున్నది.

చైనా త్రిముఖ గడువు వాయిదా పడుతూ, భద్రతాసంఘం కొంత ఊరట పొందడానికి అవకాశం చిక్కినదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

భద్రతా సంఘం నేడు ఆమోదించనున్నదనుకొంటున్న తీర్మానంలో ఆ దేశం, ఆర్థికపరమైన అంశాల ప్రస్తావన వుండవని అయితే తక్షణం యుద్ధవిరమణకు డిమాండ్ చేయడం జరుగుతుందని ఇక్కడి అభిజ్ఞవర్గాలలో అనుకొంటున్నారు.

ఏదియైనా పరిస్థితి ఇప్పటికీ గందరగోళంగానేవున్నది. చివరకు ఏమిజరుగుతుందో ఏమిలో ఇప్పుడే చెప్పలేమని సి. టి. బి. ప్రత్యేక విలేకరి తెలుపుతున్నాడు.

భద్రతాసంఘ సభ్యులకు కొత్త సందర్భపరిస్థితి తీర్మానం ముసాయిదాలో చైనా పాకిస్తాన్‌కు అనుకూలమైన అంశాలు కొద్దిగా వున్నాయని ఆ విలేకరి వివరిస్తున్నాడు.

ఈ వ్యవహారంలో బ్రిటన్ ప్రవర్తనపాలా కోపమే యుంగాను పాకిస్తాన్‌కు పూర్తిగా అనుకూలంగాను వున్నదని. అయితే, బ్రిటన్ తెరవెనుకవుండి ఈ తతంగాన్ని, కుట్రలనూ నడిపిస్తున్నదని దౌత్యవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారతదేశం యుద్ధవిరమణకు బేషరతుగా తన సమ్మతి తెలిపినట్లు భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చాగ్లా ప్రకటించిన విషయం కూడా యుద్ధ విరమణ విజ్ఞప్తికి భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ అంగీకరించాలని డిమాండు చేసిన బ్రిటిషు ప్రతినిధి లార్డ్ కారడాన్ భద్రతా సంఘంలో ప్రవచించాడు.

యుద్ధ విరమణ విజ్ఞప్తికి కాశ్మీరులో జనాభ్యాసేకరణ సమస్యను కూడా జోడించాలని పాకిస్తాన్ కోరుతున్నది, దీనివి భారతదేశం పూర్తిగా వ్యతిరేకిస్తున్నది.

ఉరీపూంచ్ ప్రాంతంలో పాక్ ఫిరంగులను మూగవోయేటట్లు చేస్తున్న భారతీయ మోర్టార్ ఫిరంగులు.

పాకిస్తాన్‌పట్ల బ్రిటన్ పక్షపాతం

పార్లమెంటు సభ్యుల నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19

పాకిస్తాన్ పట్ల బాహాటంగా బ్రిటన్ ప్రదర్శిస్తున్న పక్షపాత బుద్ధిని నిరసిస్తూ వివిధ పక్షాలకు చెందిన భారత పార్లమెంటు సభ్యుల సమావేశం యీ రోజు తీర్మానించింది.

భారత్ పాక్ వివాదంలో సరి కామన్వెల్తు దేశాలు తీసుకు బున్న వైఖరిపట్ల గూడా వారు తమ నిరసనను తెలియజేశారు.

భారత్‌పైన పాకిస్తాన్ పదేపదే జరుపుతున్న దుర్రాక్రమణ చర్యలను బ్రిటన్ గుడ్డిగా సమర్థిస్తున్నందువల్ల కామన్వెల్తు భారత సంబంధాలు నష్టపోతున్నవని వారు యీ తీర్మానంలో తెలియజేశారు.

తీర్మాన పాఠం

(1 వ పేజీ తరువాయి)

లక్ష్యాల సాధనకు ప్రధాన కార్యదర్శి జరిపిన నిర్విరామ ప్రయత్నాలను ప్రశంసిస్తూ—

భారత - పాకిస్తాన్ ప్రతినిధులు చేసిన ప్రకటనలను విన్నమీదట - ప్రధాన కార్యదర్శి నివేదిక (ఎస్- 663.)లో యుద్ధ విరమణ విజ్ఞప్తికి ఉభయ పక్షాలు యిచ్చిన భిన్నమైన సమాధానాలను పరిశీలనలోకి తీసుకోటం ఆలస్యమైనప్పటికీ ఇంతవరకు యుద్ధ విరమణ జరగలేదన్న అంశాన్ని గుర్తిస్తూ -

కాశ్మీర్ తత్సంబంధమైన ఇతర విషయాలపై ఉభయదేశాల మధ్య అనిశ్చయతంగా వున్న విభేదాలను శాంతియుతంగావరిష్కరించడానికి మొదటిమెట్టు చర్యగా పార్శ్వమైనంత తొందరగా యుద్ధ విరమణ జరగడం అవసరమని నమ్ముతూంది.

1. 1965 సెప్టెంబరు 22 వ తేదీ బుధవారం గ్రీన్‌విచ్ ప్రకారం ఉదయం 7 గంటలకు (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12-30 గంటలకు) యుద్ధవిరమణ అమలు జరపాలని ఆదేశిస్తున్నది. అక్కడాన యుద్ధవిరమణ జరిగేట్టు రెండు ప్రభుత్వాలు అవసరాలు ఆదేశాలు జారీచేయాలి.

అటుతర్వాత తమ తమ సైనిక బలాలను 1965 ఆగస్టు 5 వ తేదీకి పూర్వం వున్న స్థానాలకు మరల హరించాలని ఆదేశిస్తున్నది.

2. యుద్ధవిరమణకైన పాయుధ బలాల ఉపసంహరణకైన పరిమితి తీసుకోవటం ఏర్పాటు చేయడానికి తగిన సహాయం సమకూర్చవలసిందిగా ప్రధాన కార్యదర్శిని కోరుతున్నది.

(3) ఆ ప్రాంతంలో పరిస్థితిని విషమపరచే ఎలాటి చర్యను గైకొనరాదని అన్ని దేశాలను ఆదేశిస్తున్నది.

(4) సెప్టెంబరు 6 వ తేదీన భద్రతాసంఘం ఆమోదించిన 210వ తీర్మానంలో పేర్కొన్నట్టి పారాగ్రాఫ్‌ను అమలుజరపినకతమవాత, ప్రస్తుత సంప్రదింపుల కారణమైన రాజకీయ సమస్యను పరిష్కరించడానికి వీలుగా తీసుకోదగు దర్శనాలను గురించి ఆలోచిస్తుంది; తత్ఫలితంగా ఇందుకోసం, ప్రధానికలో 33 వ అధికరణలో సూచించిన వాటికోసమో అన్ని శాంతియుత సంస్కార మార్గాలను అవలంబించి ప్రయత్నాల్ని వినియోగించుకోవాలని కోరుతున్నది.

ఈ కార్యక్రమం అమలు జరిగేట్టు చూడటానికి, శాంతియుతపరిష్కారానికి అన్ని విధాల ప్రయత్నించి దాని పరిణామాలను ప్రధాన కార్యదర్శి తిరిగి భద్రతాసంఘానికి నివేదించాలని కోరుతున్నది."

వివిధ ప్రాంతాలలో పౌరులపై బాంబులు

కెయిరో, సెప్టెంబరు 20

జోర్‌హాట్ నగరం పాకిస్తాన్ విమానం నేడు తెలంగాణలోని రెండుసార్లు దాడిచేసి, వేయి పౌండ్లు బరువుగల రెండు బాంబులతో సహా మొత్తం 12బాంబులను వేసి పోయింది.

మన ఏమాత్రం విద్యుక్త శతమ్ముల కాల్పులు జరిపి శత్రు విమానాన్ని తరిమివేశాయి

బర్మార్:

బర్మార్ పట్టణంపై గత శుక్రవారంనాడు పాకిస్తాన్ విమానాలు ప్రవేశించిన అమెరికన్ రాకెట్ల వల్ల నలుగురు పౌరులు తమ ప్రాణాలు కోల్పోయారు. మరొక 14 మంది గాయపడ్డారు.

అమృతసర్:

అమృతసర్ పట్టణంపై దాడిచేయాలని పాక్ విమానాలు నిన్న అయిదుసార్లు విఫల ప్రయత్నం చేశాయి

భారత విమాన విధ్వంసక శతఘ్నులు ఆ కాల్పులకు ఒక శత్రు విమానం దెబ్బతిన్నదని.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పాక్ విమానాలనుండి ఇంతవరకు మరికొన్ని పౌరులుండి 200 కు పెరిగింది. మరొక మూడు వందలమంది గాయపడ్డారని ఢిల్లీలోని అధికారి నిన్న ప్రకటించాడు.

దురాక్రమణదారుల గుండెనిబ్బరాన్ని నిలిపేందుకై తీసుకున్న చర్య

భారత్‌కు చైనా "త్రిముఖం"పై ఢిల్లీ బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకుల ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

భారత పాక్ పోరాటంలో కాల్పుల విరమణ సాధించేటందుకు భద్రతాసంఘం చేస్తున్న ప్రయత్నాల్ని సమ్ము చేయడం, దిగజారుతున్న పాక్ దురాక్రమణ శక్తుల మనోనిబ్బరాన్ని నిలబెట్టే లక్ష్యంతోనే సిక్కిం సరిహద్దు సైనిక స్థావరాలను ఎత్తివేయాలంటూ చైనా భారతదేశానికి త్రిముఖం అందచేసింది. అని యీ రోజు యిక్కడ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు జరిగిన బహిరంగసభలో చైనాచర్యను నిరసించింది.

ఈ సభలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య, ఇతర ప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులైన డాక్టర్ జి.వి. అహ్మద్ గారలు ప్రసంగించారు.

సిక్కింలోని సైనిక నిర్మాణాలను ఎత్తివేయాలంటూ చైనా భారత ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం భారత-పాక్ పోరాట విరమణకోసం భద్రతాసంఘం చేస్తున్నప్రయత్నాలకు విఘాతం కలిగించే నేపథ్యం పెట్టడమే అవుతుంది." 'నానాటికి సడలిపోతున్న పాక్ దురాక్రమణదారుల మనోనిబ్బరాన్ని నిలబెట్టి, కాశ్మీరు సమస్యపై వారి (పాకిస్తాన్) మెడపట్టుకొని తిరగబడేటట్లు చేయడమే యీ దర్శ్యలక్ష్యం.

భారతదేశంపై ఒత్తిడి తెచ్చేటందుకే చైనా యీ తరుణంలో సిక్కిం సరిహద్దు సైనిక నిర్మాణాలనే సమస్యను లేవనెత్తింది యుద్ధాన్నాలను పెంపుచేయ పూనుకొన్నది చైనా ప్రభుత్వం తలపెట్టిన యీ దర్శ్య చాలా ప్రమాదభరితం. ఆసియా శాంతికి, ప్రపంచ శాంతికికూడా యిది చాలా ప్రమాదకరమైన దర్శ్యం" అని ఈ సభ ఆమోదించిన తీర్మానంలో విరసన తెలియజేయబడింది.

సిక్కిం సరిహద్దులో, చైనా భూ భాగంలో నిర్మించబడినట్టు చెప్పబడుతున్న ఆ సైనిక నిర్మాణాలను సంయుక్తంగా సరిశీలించడానికి సమ్మతి తెలిపిన భారత ప్రభుత్వ వైఖరి 'చాలా స్వాగతార్హమైనది' అని తీర్మానం హర్షించింది. చైనా అనుసరిస్తున్న హెచ్చరిక దృక్పథం దేశ సమగ్రతకూ, సార్వభౌమాధికారానికీ, పరిరక్షణకూ నేడుండవలసిన కృతనిశ్చయాన్ని దెబ్బతీసింది.

భారత-పాక్ సంప్రదింపులు ప్రస్తావించి ఆగస్టు 5 వ తేదీన పాక్ పాలకులు పంపిన మంది పాయుధ చొరబాటు దారులను కాశ్మీరులోకి ప్రవేశపెట్టినందువల్లనే భారత దేశం స్వీయరక్షణకోసం, తన సార్వభౌమాధికార పరిరక్షణకోసం దర్శ్యలు తీసుకోవలసివచ్చిందని ఈ తీర్మానం స్పష్టపరిచింది, పోరాట విరమణకు అనుబంధమైన షరతులు విధిస్తున్న పాక్ ప్రభుత్వ వైఖరిని విరసించింది.

భారత దేశం ఒక్కటన్న దేశం ఏమీకాదు ఎంత పెద్దదాన్నైనా మన దేశాన్ని సైనికంగా ఓడించి తన ఆధిపత్యం పెట్టుకోగలగడం అనేది అసాధ్యం. మన దేశాన్ని మరింత బలోపేతంగా ఎదుర్కొనేటందుకు మన సమస్తం కేంద్రీకరించి కృషి చేయాలి. అని శ్రీ రాజేశ్వరరావు తన ప్రసంగంలో చెప్పాడు. భారతదేశాన్ని బెదిరించి బూచుకున్న చైనా వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు.

పాకిస్తాన్ శక్తి ప్రదర్శించే తన దర్శ్యలలో చైనా సామ్రాజ్యవాదానికి పుష్టి కలిగిస్తున్నదని డాక్టర్ అహ్మద్ అన్నాడు

"తీసుకోవాల్సిన సరిహద్దులకుండా, ఆయుధ స్వయం సమృద్ధి సాధించే టందుకు భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన సమర్థించాడు. బాండుంగ్ సూత్రాలను మన దేశం కాపాడుకుంటే అని ఆయన చెప్పాడు.

భారతదేశం పాక్ పాలకులను సమర్థించి నిర్మ్యదనంచేసిన ప్రతిపాదనలనేసి ది

పాకిస్తాన్ మైత్రీ పూర్వకమైన ఆ ప్రతిపాదనలను ఎదేపదే తిరస్కరించి అమెరికా బ్రిటన్‌ల తోడ్పాటుతో ఆయుధదారణచేసింది. వారి యుద్ధబూబూల్లో యిపుడొచ్చింది. బలగ మోగుంద్వారా కాశ్మీరును కబళించడానికి పాక్ పాలకులు పూనిక చూపుతున్నారు. అని అన్నారాయన.

కాశ్మీరు భారత అంతర్భాగం

జెక్ ప్రధానిపునరుద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

భారత పాక్ సాయుధ సంప్రదింపులూ, ఆ సంప్రదింపు విషయంలో చైనా వైఖరి ఎట్లా తమ ప్రభుత్వం ఆ దోషన వెందుకున్నదనే జెక్ ప్రధాని జోసెఫ్ లెహార్ విన్నవించాడు.

తమ దేశంలో భారత రాయబారి శ్రీ యం. సి. మాథుర్‌తో ఆయన సంభాషించాడు. కాశ్మీర్ భారత యూనియన్‌లో భాగమనేజెక్ ప్రభుత్వ వైఖరిని ఆయన పునరుద్ఘాటించాడు. భారత పాక్ తగాదాలో తమ పాలుభూతి, పోరాటం భారత ఎడల కలదని ఆయన శ్రీ మాథుర్‌కు తెలియ జేశాడు.

పాకిస్తాన్‌కు చైనా మద్దతు: పోరాట విరమణపట్ల పాక్ విముఖతకు ఇదే కారణమని

భద్రతామండలిలో శ్రీ చాగ్లా

ఐ. రా. స సెప్టెంబరు 19

చైనా పాకిస్తాన్‌ల మధ్యనుండి వ్యవహరిస్తున్నవనేది సత్యం. భారత పాక్ సంప్రదింపులు చైనా జోక్యంతో సరికొత్త మలుపు తిరిగినవి ప్రస్తుత దశలో పాకిస్తాన్ భద్రతాసంఘం యెదుటనేకాక పాకిస్తాన్ బేషరతుగా పోరాట విరమణకు అంగీకరించాలని శ్రీ యం. సి. చాగ్లా భద్రతాసంఘ సమావేశంలో మరోసారి చెప్పాడు.

ఆయన యీ ప్రసంగాన్ని శుక్రవారం నాటి సమావేశంలో చేశాడు.

భారత సరిహద్దుపై చైనా సైన్యాలు మోహరించాయి. చాలా ఆందోళనకరమైన వార్తలొస్తున్నవి. వారు ఏటిని తమ గుండా యిగినగానే చైనా సైన్యాలు మేడిపట్టినైనా విరుచుకు పడవచ్చు. అయితే దీనివల్ల భారత చైనా సరిహద్దు సమస్యా భద్రతా సంఘం పరిధిలోనికి వస్తుంది. అని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య ఏమయితే భారత ప్రభుత్వ పునర్నిర్మాణ చేయవలసిన అవసరం మేమే లేదు. ముస్లిం అధిక సంఖ్యాకులుగా వున్నందుకే కాశ్మీర్ తమకు కావాలని పాకిస్తాన్ వాదనలో బొత్తిగా సరళేదు భారత్ యూనియన్‌లో కలిసిపోయి ముస్లిం మైనారిటీగా వున్నారు. కాశ్మీర్‌ను కబళించడానికి తిరిగి భారతీయ ముస్లింలను యుద్ధానికి పంపిస్తూ పాకిస్తాన్ వాపిందవచ్చుగదా అని ఆయన అన్నాడు కాశ్మీర్ లేని పాకిస్తాన్ సమగ్రం కాదు. భారత్ పునఃఖండం ముస్లింలంతా కాశ్మీర్ పాకిస్తాన్‌కే చెందాలనుకున్నారని కూడ ఆయన ప్రస్తావించాడు. భారతదేశంలోని కోట్లాదిమంది ముస్లింలకు భద్రతా ఎలా ప్రాతిపదికం వహిస్తున్నారో తెలియకుండా వుంది అని ఆయన అన్నాడు.

పోరాట విరమణ రేఖ

పాకిస్తాన్ కాశ్మీర్ పోరాట విరమణరేఖను లెక్కచేయకుండా ఉల్లంఘించింది. కాగా ఆ రేఖను పునరుద్ధరించే సమస్య పొత్తిగా లేదు. వివిధ నిరసనలూ భద్రతాసంఘం చేసిన వివిధ తీర్మానాలూ ఆ రేఖకు అనాదరపరిచే. భద్రతాసంఘ తీర్మానాలను చెల్లకుండా లేకుండా పోయినందు నేను గత సంవత్సరమే చెప్పాను. అని శ్రీ చాగ్లా అన్నాడు.

పాకిస్తాన్ దళ ప్రవర్తకులే రాజ్యమని పాక్ న్యాయమంత్రి తెచ్చిన కొత్త వాదనను కూడా శ్రీ చాగ్లా గట్టిగా ఖండించాడు. పాక్ అధ్యక్షుడు, ముస్లిం మతస్థుడు తన్ను మరొకరు అరదానికి వీల్లేదని విధిస్తున్న పాక్ రాజ్యాంగాన్ని ఆయన పేర్కొన్నాడు

శ్రీనగర్ నుండి ఢిల్లీలో ఏ విధాలుగా గ్రామాలకి విన్న పిట్టకొన్నది భారత పక్షమే అని పాక్ ప్రతినిధి తేలిక బుద్ధిపుట్టి శ్రీ చాగ్లా ఖండించాడు. బాధితులుగా వారే ఈ పని కార్యం చేసినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించిన వారను ఆయన ఉదహరించాడు.

భారతదేశ వేదనలకు పోరాట విరమణను అంగీకరిస్తున్నది, దానిని మేము కాశ్మీర్ సమస్యతో ముడిపెట్టలేము. అని అని చెప్పినది పాకిస్తానే అని శ్రీ చాగ్లా స్పష్టం చేశాడు.

కొలంబో నాయకులకు (శ్రీ) శాస్త్రి లేఖ

కొలంబో, సెప్టెంబరు 20

భారత చైనా వివాదంలో అతి సున్నితమైన ఒక అంశాన్ని పురస్కరించుకొని చైనా బలప్రయోగానికి పూనుకోకుండా తమ ఎదుటనున్న వివిధ మార్గాలను వివరించి యిచ్చిన తమ విజ్ఞప్తిని పరిశీలించవలసిందిగా ప్రధాన కార్యదర్శిని కోరుతున్నది.

(భారత చైనా వివాదంలో మాకి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకత్వాన కొలంబో నాయకులకు జరిగిన చర్చలు పాఠకులకు విదితమే.)

చైనా కొంతకాలం రాజ్యాలనుండే దైనా మూడు వందలమంది గాయపడ్డారని ఢిల్లీలోని అధికారి నిన్న ప్రకటించాడు.

పాక్ చేతిలో ఉన్న అమెరికా ఆయుధాలు

తారేమీ యలేనని అమెరికా చెప్పిందని స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

పాకిస్తానుకు యిచ్చిన తన ఆయుధాలను భారతదేశానికి వ్యతిరేకంగా ఎనియోగించకుండా తాను అడ్డగించలేనని అమెరికా ఇచ్చుయిచ్చుగా ఒప్పేసుకొంది. అని భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ రేపు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాలిచ్చిన మాటనిజమే, అయితే భారతదేశానికి తన ఓటు రెట్టు అనేకంగా వున్నవి. అయితే అమెరికా రక్షణాధికారి మెక్‌నమారా యిటీవల చేసిన ప్రకటనకు శ్రీ హిదాయతుల్లా ప్రభుత్వ వృత్తికి తెచ్చారు. దీనివల్ల అమెరికా ఆయుధాల్ని పాకిస్తాన్ వాడుకున్నదనే అభిప్రాయం కలిగిస్తుంది. అమెరికా ఆయుధాలు వాడకుండా అమెరికా ఆదేశాన్ని చెబుతున్నట్లు ఇప్పుడు ప్రభుత్వ వృత్తికి తెచ్చారు.

స్వరణ్‌సింగ్: ఉభయదేశాలూ అమెరికన్ ఆయుధాలను వాడుకున్నవని కొందరు అమెరికా ఆదేశాన్ని చెబుతున్న విషయం ప్రభుత్వ వృత్తికి తెచ్చారు. దీనివల్ల అమెరికా ఆయుధాల్ని పాకిస్తాన్ వాడుకున్నదనే అభిప్రాయం కలిగిస్తుంది. అలాంటి అభిప్రాయం కలగకుండా అమెరికా ఆయుధాల్ని వాడకం లేదని స్పష్టంచేయాలి.

పాకిస్తాన్ తన అమెరికన్ ఆయుధాలను భారతదేశం మీద ప్రయోగించడం అమెరికా కొంత యిచ్చిన హామీని భారత ప్రభుత్వం పట్టించుకోదా అని శ్రీ స్వరణ్ సింగ్ అడిగాడు.

అలా అని నమ్మకపోవడానికి ఆధారం లేదు అని ఉపశాఖ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానం యిచ్చాడు.

పాకిస్తాన్ అమెరికా ఆయుధాలు వినియోగిస్తున్నదనే ఎటు ప్రధాన మంత్రికి తెలుసు అని మరి అన్నారు.

శ్రీ భగవాన్ సింగ్: ఉభయదేశాలూ అమెరికన్ ఆయుధాలను వాడుకున్నవని కొందరు అమెరికా ఆదేశాన్ని చెబుతున్న విషయం ప్రభుత్వ వృత్తికి తెచ్చారా.

స్వరణ్‌సింగ్: లిఖిత పూర్వకంగా అలాంటి ఆధారాలేవీ మాకు అందలేదు. పాకిస్తాన్‌మీద మనం అమెరికా ఆయుధాల వాడకం లేదని స్పష్టంచేస్తున్నాం

దేశాన్ని రక్షించుకోనినాడు స్వతంత్రజాతిగా మనజాలం

ఏమతానికి, ఏరాజకీయ పక్షానికి చెందినాసరే దేశరక్షణకర్తవ్యమనిశ్రీవై.వి.కృష్ణారావుప్రబోధం

విజయవాడ సెప్టెంబరు 19

"ఏ మతానికి చెందినా ఏ ప్రాంతానికి చెందినా, ఏ రాజకీయపార్టీకి చెందినా, మనమంతా భారత పౌరులం ఈ దేశం ఏ కాంగ్రెసు పార్టీదో కాదు మనఅందరిదీ అందు వల్ల దీని రక్షణకు మనం పూనుకోవాలి రక్షణనిధికి విరాళాలు ఇవ్వాలి సైనికులకు రక్తదానం చేయాలి పౌర రక్షణ ఏర్పాటుచేసుకోవాలి. దేశ రక్షణకుగాను ఎన్ని త్యాగాలయినా చేయాలి. దేశరక్షణ చేసుకోలేని నాడు మనం స్వతంత్రజాతిగామనలేము" అనిఆంధ్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు కంకిపాడు బహిరంగ సభలో ప్రజలనుద్దేశించారు

దేశరక్షణ వారోత్సవ సందర్భంగా గత రాత్రి ఇక్కడ బహిరంగసభ జరిగింది. గన్నవరం తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పెనమకూరు కృష్ణమూర్తి గారు, సభకు అధ్యక్షత వహించారు. అంతకు ముందు కాసేపు శ్రీ వైవీ లక్ష్మణస్వామిగారి నాయకత్వాన 12 మందితో ఒక దళం ప్రొద్దుటూరు బొడ్డపాడు, గొడవర్రు పులిపాక గ్రామాలలో ప్రచారం చేసి వచ్చింది.

బహిరంగసభలో శ్రీ వై. వి. కృష్ణారావు గారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

"కాశ్మీర్ సమస్య గత 18 సంవత్సరాలు గానూ మనలను వెంటాడుతోంది. దేశ విభజన చేసి వెళ్ళిపోయిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులే కాశ్మీరు సమస్యను నాడ సృష్టించారు. అనాటి నుండి నేటివరకు అంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు కుట్రలు ఒకే మార్గంలో నడుస్తున్నాయి. ఎలాగయినా ఇండియాను లొంగదీయడం-కాశ్మీరును పాకిస్తానుకు కట్టబెట్టడం. కీలకమైన కాశ్మీరులో సోవియట్‌రష్యా, చైనా పైకి యుద్ధానికి వీలుగా సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకోవడం సామ్రాజ్యవాదుల కుట్ర లక్ష్యం. ఇదే కాశ్మీరు సమస్య వెనుక నున్న అసలు విషయం.

తర్వాత పాకిస్తాన్ ఇటీవల ప్రారంభించిన దాడి వివరాలను కూలంకషంగా పేర్కొన్నారాయన.

శ్రీ కృష్ణారావుగారు ఇంకా ఇలా అన్నారు.

ప్రతి అంగుళాన్ని సాగుచేయాలి

"అమెరికా ఆహార దిగుమతులపై ఆధారపడి మనం దేశరక్షణ సాగించలేము. దేశాన్ని స్వయంపోషకంచేయడానికి అత్యవసరదర్యాప్తు కోసోవాలి సాగుకు వీలైన ప్రతి అంగుళాన్ని దున్ని సాగుచేయాలి.

ఆగ్లో-అమెరికన్ కుట్రలన్నీ చూచిన తరువాత ముఖ్యమైన తమిళ చరిత్రను విదేశీయుల చేతులలోనికి మనం దేశ రక్షణను తూగించలేము. ఏవిధంగా ఈ దుష్టశక్తులు మన ఆర్థిక వికాసాన్ని స్తంభింపచేయడానికి చూచినప్పుడు అందువల్ల తమిళ చరిత్రను మనపై ఆనే జాతీయం చేయాలి.

"మిశ్రరాజ్య సమితి యుద్ధాలే సూచనల ప్రకారం యుద్ధ పరిమాణము మన దేశం అంగీకరించినా, పాకిస్తాన్ అందుకు సమ్మతించక పోవడమేగాక, వేయ్యేళ్ళయినా యుద్ధాన్నికొనసాగిస్తుతీరుతామని ప్రగల్భాలు పలుకుతున్నారు మనం పాకిస్తాన్ ప్రజలపై యుద్ధం చేయడం లేదు. ప్రాదేశిక రక్షణే మన లక్ష్యం. మన ఈ లక్ష్యం నెరవేరే వరకు మనం ఎన్ని త్యాగాలయినా చేయాలి" శ్రీ కృష్ణారావు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

చైనా వైఖరిపై విమర్శ

తరువాత బానసనభ్యులు శ్రీ వైనేని లక్ష్మణస్వామిగారు యుద్ధవిరమణలన్నీ పేర్కొన్న తర్వాత చైనాపై విరుచుకుపడ్డారు ఇలా అన్నారు:

"చైనా వైఖరి బాలా విచిత్రంగా వుంది. పాకిస్తాన్ తెచ్చిపెట్టిన తాయుద్ధాన్ని సత్వరం ఆపివేయాలని రష్యా లాంటి దేశాలు ప్రయత్నం చేస్తుండగా, సోవియట్ దేశమైన చైనా, అగ్నిలో ఆజ్యం పోయడానికి, ఈ యుద్ధాన్ని ఇంకా విస్తరింప చేయడానికి చూస్తు దటం ఘోరకరం. శత్రువుకు శత్రువు తన మిత్రుడన్నదీతిని చైనా అనుసరిస్తున్నది. దానిలో సోవియట్‌లేదు. మార్క్సిజం లేదు. పూర్తి జాతి దురహంకారం తప్ప. చైనా వచ్చినా మనం మనదేశరక్షణను చేసుకోవాలి

ఆటు తరువాత విదేశాలవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారం కొరకు పార్టీ శాసన సభ్యుడుగా తాను పాటిస్తున్న కృషిని లక్ష్మణస్వామిగారు వివరించారు.

సభాధ్యక్షుడు కాకి బుర్రకథకారం వారు అలూరి నీరరాపురాజు కథ చెప్పారు.

భీమవరంలో అఖిలపక్ష పౌరకమిటీ

భీమవరం, సెప్టెంబరు 18

భీమవరంలో వర్తకసంఘ భవనంలో అఖిలపక్ష సమావేశం మొన్న సాయంత్రం శ్రీ బొండాడ బ గ్రాజులు గారిచే ప్రారంభింపబడింది. ఆయన మాటాడుతూ మనమందరం ఇప్పుడు పాక్ దురాక్రమణను ఖండించుచూ ఒక తీర్మానంచేసి వెళ్ళిపోతే లాభ లేదన్నాడు. నిర్మాణాత్మకంగా పనిచేయాలన్నాడు. డా. పాంకోడేటి సత్యనారాయణశర్మగారు అధ్యక్షత వహించారు.

రిటైర్డు డిప్యూటీకలెక్టరు శ్రీ నరసింహరాజు మాటాడుతూ మనమంతా ఏకకంఠాన్ని నిలవాలన్నాడు.

తర్వాత శ్రీయుతులు మలిపీడ సత్యం, బ తెలుగు గాయకులు మోహనరావు కెప్టెన్ మీనన్, ఎన్. సి. సి. తనికెళ్ళ భరణి, కనకలింగం జగన్నాథం, మెంటే అప్పారావు (సోషలిస్టు) భీమవరం పోస్టుమాష్టరు. మున్సిపల్ ప్రముఖులు జనాబ్ ఇబ్రహీం సాహెబ్ హబీబుల్లాఖాన్‌గార్లు మాట్లాడారు.

కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ పెన్మత్స వెంకట సుబ్బరాజుగారు మాటాడుతూ అవకాశవాదంతో చైనా పాకిస్తాను బలపర్చడం కమ్యూనిస్టులకే అవమానమనీ, కనుక కమ్యూనిస్టుపార్టీ తరపున చైనా తర్యను ఖండిస్తున్నామన్నారు.

ఎస్. జె అండ్ ఎం. హైస్కూలు ఉపాధ్యాయులు ఒక్కరోజు జీతాన్ని, విద్యార్థులు రెండు వందలు విరాళాన్ని రక్షణనిధికిచ్చారు.

తదుపరి పాక్ దురాక్రమణను ఖండించుకూ తీర్మానించారు.

కమ్యూనిస్టు, కాంగ్రెస్, సోషలిస్టు పార్టీల ప్రతినిధులతో పాటు వివిధ సంస్థలు, వ్యక్తులనుకూడా కల్పుకొని పౌరకమిటీని ఏర్పాటు చేసినారు. దీనికి శ్రీ జాంపూడి కేశవరావుగారు అధ్యక్షులు. (వి. వి.)

అమ్మనబోలులో ఐక్యప్రదర్శన

అమ్మనబ్రోలు, సెప్టెంబరు 18

గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకాఅమ్మనబ్రోలులో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘం కాంగ్రెసుపార్టీ, స్వతంత్రపార్టీ తదితర అన్నిపార్టీల ప్రతినిధుల సమావేశం పాకిస్తాన్ దురాక్రమణను ఖండించుచూ పూరేగింపు జరిపారు. పూరేగింపులో పసిపాపను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అ తర్వాత రాలేదు.

నిడదవోలులో

నిడదవోలు, సెప్టెంబరు 18

నిడదవోలులో పాకిస్తాన్ దురాక్రమణ ఖండించుటకు డాక్టరు వి. వి, యల్, యన్ రాజుగారి అధ్యక్షతను ఈ నెల 16 వ తేదీన బహిరంగసభలో జరిగింది. సభకు జిల్లా భారత సేవక సమాజ్ అధ్యక్షులు శ్రీ ఇనటూరి మల్లికార్జునరావు, జర్నలిస్టు శ్రీగోపరాజు వెంకటానందం, అర్యుతయ సమితి అధ్యక్షులు శ్రీగొంపెల్ల కామేశ్వరావు, పట్టణకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి.వి. రత్నం, సోషలిస్టు పార్టీ కార్యకర్త శ్రీ షేక్ నాగూర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మద్దూరి సత్యనారాయణ పట్టణ బాలసంఘ అధ్యక్షులు శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజు మార్క్సిస్టు కమ్యూనిస్టునాయకులు శ్రీ పామన ప్రభాకర్లు దేశంపెన పాకిస్తాన్ దురాక్రమణను ఖండించుచూ ప్రసంగించారు.

వైద్యులకు విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 17

ఆంధ్రాయుర్వేదసంఘ అధ్యక్షులు శ్రీ కవిరాజు మోహన్‌గారు ఇలా ప్రకటిస్తున్నారు:

"భారతదేశం నేడు పాకిస్తాన్ దుండగుల దురాక్రమణలను ఎదుర్కొనవలసిన సమయ సమర్థకర పరిస్థితులు వస్తాయి అయుర్వేద వైద్యులు త్యాగనిరతిని ప్రకటించవలసి యున్నది. ఈనెల 12 వ తేదీన జరిగిన ఆయుర్వేద మిత్రుల సమావేశమున సమాలోచనలు. 116 బ్రధాన సంస్థలు నైతిక నిధికి సంపదించినవి. ఈ సందర్భమున ఆంధ్ర వదేశీ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టిషనర్లు ధర్మాలీలారావు ఒక్కరోజులో తమకు వచ్చిన ఆదాయమునాగాని యోగదానమునాగాని విరాళము నీయవలసినదని గోరుచున్నాను".

పేపర్ మిలు కార్మికుల నిర్బంధం

రాజమండ్రి, సెప్టెంబరు 18

రాజమండ్రి ఆంధ్రా పేపరు మిల్లు వర్కర్సు యూనియన్ కార్యవర్గం ఇటీవల సమావేశమై ఆగస్టు 2 వ తేదీ నెలవారీ జీతాన్ని మిలులో పనిచేసే ఆరోజు కూలి సమానం రు 4100 లను జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇవ్వడానికి తీర్మానించి, మేనేజిమెంటుకు తెలియచేసింది.

అమలాపురం సమితి ఆవిర్భావం

అంబాడిపేట సెప్టెంబరు 16

చూచ్చు గోదావరి జిల్లా అమలాపురం పంచాయతీ సమితి ఈ నెల 13 వ సమితి అధ్యక్షులు శ్రీ దొమ్మెటి సాహెబ్ నాయుడు అధ్యక్షతన సమావేశమైంది. 1965-66 బడ్జెట్టును ఆమోదిస్తూ తీర్మానాలుచేయబడ్డాయి. సమితి సభ్యులకిచ్చే ప్రయాణ భత్యములను ఇంటి నుండి కార్యనగర పరిధి పునరుత్పత్తి వరకూ దేశరక్షణ నిధికి సమర్పించాలనూ సమితి ఉపాధ్యక్షులు శ్రీ వరహాలరాజు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

విశాఖపట్నంలో హోంగార్డు సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబరు 15

విశాఖపట్నంలో 15 వ తేదీ హోంగార్డు ప్రతినిధుల సమావేశం జిల్లాపరిషత్తు హాలులో జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పుర ప్రముఖులు హాజరయ్యారు. విశాఖపట్నం హెడ్‌క్వార్టరుల గురించి ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రిజీయనల్ ఫైర్ ఆఫీసరు వివరించారు. ప్రదర్శన చికిత్సకేంద్రాలు ఏర్పాట్లు తెలిపారు.

శాసన సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ రామానందరావు, శ్రీ కె. కృష్ణమూర్తిగార్లు మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. వి. ఎస్. రాజు అనేకమంది కార్మిక ప్రతినిధులు మాట్లాడుతూ దేశరక్షణ కృషికి తమసంపూర్ణ సహకారాన్ని యిస్తామని తెలియ జేశారు

ప. గో. జిల్లా స్టాఫ్ కౌన్సిల్ వారి ప్రతిన

ఏలూరు, సెప్టెంబరు 18

పశ్చిమ గోదావరి జిల్లా గ్రామోద్యోగుల జాయింటు స్టాఫ్ కౌన్సిల్ ప్రాంతీయ సమావేశం ఈ నెల 10 వ తేదీ తాడేపల్లిగూడెంలో జరిగింది.

జిల్లాలోని అనేక గ్రామాలనుంచి దాదాపు 800 మంది ప్రతినిధులు ప్రాంతీయోత్సవసభకు హాజరయ్యారు. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఎ. డి. సత్యనారాయణ రాజు అధ్యక్షతవహించారు. రెవెన్యూశాఖ ప్రధాన సభ్యుడు శ్రీ యు. టి. రాజు ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శివరాం వరప్రసాద్ వాళ్ళతో సభ ప్రారంభమైంది. సభలో కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ చింతలపాటి వరప్రసాదరావు రాజు మాట్లాడుతూ రక్షణ స్వీకరించారు. ఇటీవల ప్రసంధశాంతి మహాసభకు హాజరయి, సోవియట్‌ను సర్వత్రించిందుకు రష్యాలో తాను చూచిన విషయాలను వివరిస్తూ మాట్లాడారు.

తమ ప్రాణాలను బలిచేసి పోరాడుతున్న సైనికుల కుటుంబాలు గ్రామసీమల్లో వున్నవని ఈ కష్టదశలో ఆ కుటుంబాలను ఇబ్బందులు పాలుగాకుండా చూడవలసిన బాధ్యత గ్రామ ప్రజలమీద, ముఖ్యంగా గ్రామోద్యోగులమీద వున్నదని శ్రీ యం. టి. రాజు తమ ప్రారంభోపన్యాసంలో అన్నారు.

రాష్ట్ర గ్రామోద్యోగ సంఘసహాయ కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ప్రసంగం తర్వాత జిల్లా గ్రామోద్యోగ సంఘ ప్రచార కార్యదర్శి శ్రీ జి. యం వెంకట్రావు దేశభక్తతకు, జాతీయాభివృద్ధికి గ్రామోద్యోగుల సేవలను అంకితంచేస్తూ ప్రతిజ్ఞాపత్రాన్ని చదవగా సభలో ప్రతిజ్ఞతీసుకొన్నారు.

ఆంధ్రాసర్కిల్ పోస్టుమెన్ నాల్గవతరగతి పనివారలు

ఆంధ్రా సర్కిల్ పోస్టుమెన్, నాలవ తరగతి పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె అదినారాయణ తమ సంఘం తరపున దేశ రక్షణ నిధికి రు 100 విరాళాన్ని ప్రకటించారు. తమ సంపూర్ణ సహకారాన్ని యిస్తామని తెలిపారు.

రక్షణ నిధికి విరాళాల సేకరణ

తైకలూరు పంచాయతీ సమితి కృషి

తైకలూరు, సెప్టెంబరు 18

ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా తైకలూరు పంచాయతీ సమితివారు రక్షణ నిధికి రు 10,000 విరాళమును సంపుటు తీర్మానించారు. సమితి అధ్యక్షులు శ్రీ నంబూ వెంకట నరసింహరాజుగారు విరాళములు సేకరించి మొత్తమును ముఖ్యమంత్రికి అందజేశారు.

హైదరాబాద్ ప్రజాస్వామ్య యువజన సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 16

హైదరాబాద్ ప్రజాస్వామిక యువజన సంఘాధ్యక్షులు శ్రీ కె. ప్రతాపరెడ్డి పాక్ దురాక్రమణను వ్యతిరేకించి యువకులందరూ దేశరక్షణకై సదుముదు బిగించాలనీ రక్తదానం, సరిహద్దు సేకరణ, పౌర రక్షణ మున్నగు కార్యక్రమాల్లో పాల్గొనాలనీకోరారు శ్రీ ఎ. పుల్లారెడ్డి, దనరాజ్, వీరంజన్, సదానంద్, లక్ష్మీనారాయణగార్లు రక్తదానం యివ్వడానికి తమ దుకువచ్చి ఆదర్శం చూపారని శ్రీ ప్రతాపరెడ్డి తెలియజేశారు.

విశాఖపట్నం మహిళల ఆదర్శకృషి రు 7 వేలు వసూలు

విశాఖపట్నం, సెప్టెంబరు 15

విశాఖపట్నంలో మహిళలు దేశ రక్షణనిధికి రు. 7 వేలు, ఈ డబ్బు కాక బట్టలు ఆహార పదార్థాలు వసూలుచేసి సైనికుల కుటుంబాలకు అందజేసే నిమిత్తం కలెక్టరుకు బహూకరించారు.

గుంటూరు

గుంటూరు జిల్లాపరిషత్ 12 వ తేదీన జనరలు బాడీ జరిపి దేశరక్షణకు తమవూ సహకారం యిస్తామని ప్రకటించారు ప్రతీ సభ్యుడు కనీసం రు 5/- అయినా దేశరక్షణ నిధికి యివ్వాలని సమావేశంవారు విజ్ఞప్తి చేశారు.

దేశరక్షణకు కార్మిక, కర్షకులను ఉత్తేజపరచే ప్రజాహిత విధానాల ఆవశ్యకత

జాతీయసమైక్యతా వారోత్సవసభలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ఉద్బోధ

విజయవాడ, సెప్టెంబరు 18 జనం ఇబ్బందులాం సమస్య తదితర గ్రామాభి

"దేశరక్షణ, కాంగ్రెసు ప్రభుత్వం గుర్తు వుంచి కార్మికులాం సందర్భంలో అనుసరిస్తున్న పిచ్చిపనుల వైఖరిని బట్టియయి జేగాడు. ప్రజలంతా బయ్యంగా తమ గ్రామాభివృద్ధికి, సాంఘిక, సంక్షేమ అభివృద్ధికి కృషిచేయాలని ఉద్బోధించారు.

కాకి కృష్ణ దళంవారి బుర్రకథ కార్యక్రమంతో సభ ముగిసింది.

నూజివీడు తాలూకాలో జాతీయ సమైక్యతా సభలు

నూజివీడు, సెప్టెంబరు 18

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో కమ్యూనిస్టు సమితి సభ్యులచేత 'జాతీయ సమైక్యతావారం' సందర్భంలో 14 వ తేదీన నూజివీడునుండి బయలుదేరి ఆర్తి ఈతవరలో సభ జరిపారు. 15 వ తేదీ కోటపాడు, అగిరిపల్లి, ఆకివెళ్ళలంగ్రామాలు పర్యటించారు. ఆగిరిపల్లిలో పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ కోటయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సమితిసభ్యులు శ్రీ జోళ్ళదిన్లు సత్యనారాయణగారు ఉపన్యసించారు.

తర్వాత జిల్లా యువజన నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ యస్. రామచంద్రరావు (అధ్యక్షులు)గార్లు మాట్లాడారు.

దళ నాయకులు, తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ చలసాని జగన్నాథరావుగారు మాటాడుతూ యువకులందరూ స్వార్థపర వర్గాలు రెచ్చగొట్టే మతోద్రేకాలకు లోనుగాకుండా జాతీయ సమైక్యతను ప్రజలంతా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. మన దేశ సమగ్రతను కాపాడుటకు తమ ప్రాణాలనర్పించి పోరాడుదుమని సైనికులను అభినందించారు.

15 వ తేదీ రాత్రి 9 గంటలకు అగిరిపల్లి గ్రామంలో శ్రీ మొగుపాటి వెంకట్రావయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శ్రీ చలసాని జగన్నాథరావు మాట్లాడారు.

రక్షణకృషి జయంపొందటానికి దరలు పెరగకుండా చూడటం అవసరం

ఏలూరు సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీసంకుఅప్పారావు, శ్రీ సర్వేశ్వర్రావుగార్ల విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 18

దేశ సంరక్షణ కృషి జయప్రదం కావటానికి ధరలు పెరగకుండా చూడడం ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావు. శాసనసభ్యులు శ్రీ ఎ. సర్వేశ్వరరావుగార్లు ఏలూరు సభలో విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ దాడిని నిరసించుకూ, దేశరక్షణ కొరకు ప్రజలను సమాయత్త పరచుటకు ఏలూరు పట్టణంలో వివిధ వార్డుల్లో పట్టణ కమ్యూనిస్టు సమితి సభలు, సమావేశాలు జరుపుటకు కార్యక్రమం తీసుకొన్నది. 27వ, వార్డు సెంటర్‌లో 14వ తేదీరాత్రి ఏర్పాటుచేసిన బహిరంగసభకు శ్రీ దోను సీతారామయ్య అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావు, శాసన సభ్యులు శ్రీ అప్తులూరి సర్వేశ్వర్రావుగార్లు ఉపన్యసించారు. శ్రీ సంకు అప్పారావుగారు భౌగోళికంగా కాశ్మీర్‌కున్న ప్రాధాన్యతను వివరించుకూ, 10 కోట్లజనభాంధ్రాకిస్తాన్ 45కోట్ల జనభాగల భారతదేశంపై యుద్ధాన్ని ప్రకటించిందన్నారు, ఇదుకు కారణం పాకిస్తాన్‌కు అమెరికా అందజేసిన ఆయుధాల ధైర్యమే కాని ఇతరం కాదన్నారు. ఆ తేదీన 10 లక్షల సైన్యానికి అమెరికా పాకిస్తాన్‌లో శిక్షణ ఇచ్చిందన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"మారువేషాల్లో పాకిస్తాన్ కాశ్మీర్‌లో తన సైనికుల్ని దింపింది. కాశ్మీర్ మొత్తాన్ని పటుకొనడానికి దుష్ట తంత్రాన్ని తయారు చేసింది. బాంబులతో టాంకులతో మనదేశంపై దండయాత్రకు పన్నాలు వేసింది. అయితే, కమ్యూనిస్టులు ఈ ప్రభుత్వాన్ని బలపరచుకున్నారేమిటి? అని కొందరుమంది ప్రశ్నించుచున్నారు. ప్రభుత్వం చేయడు దేశంచేయడు, దేశద్రోహులకు ధైర్యం కలుగుతున్నప్పుడు ప్రజలు తప్పకూడదు. ప్రజలు, అన్ని పార్టీలు ఏకోన్ముఖంగా శత్రువుని ఎదుర్కొని దేశ సమగ్రతను కాపాడవలసిన ప్రతిదేశభక్తునికి కర్తవ్యం అందుకే చైనాపాకి జరిగినప్పుడు చైనా కమ్యూనిస్టు దేశమైనా దానిని ఎదిరించుటకు పిలుపు నిచ్చాం"

దేశరక్షణకు, దరల పెరుగుదల నరికట్టుటకు కమ్యూనిస్టుపార్టీ తీసుకొన్న కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత శ్రీ సర్వేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రజలు యుద్ధరంగానికి దూరంగా వున్నామనుకోవద్దని ఉపేక్ష వహించినట్లయితే, యుద్ధరంగంలో వున్న సైనికుల కెంతవ్యాకులపుడో వెనుకనున్న ప్రజలకు అంతేవ్యాకులపడ తదని అన్నారు.

పూర్వకాలపు యుద్ధాలకు, ఈ ఆధునిక కాలంలో జరిగే యుద్ధాలకు వున్న తేడా అదే నన్నారు. ఎక్కడో యుద్ధం జరుగుచుండే మరోక చోట శత్రు విమానాలు బాంబులు వేయడం, నష్టంకలుగజేసి, ప్రజలోభీకరాతాన్ని కలుగు జేయడం జరుగు తున్నదనీ కనుక దేశలోని ప్రజలంతా యుద్ధరంగంలో వున్నట్లుగానే తలంచి దేశరక్షణ కార్యక్రమాలు పాటించాలని కోరారు.

పౌర రక్షణ సంఘాలు, దరలు పెరగకుండా, దొంగ మార్కెట్ ప్రబలకుండా జాగ్రత్త వహించాలని తెలియ జేశారు. సభా సంతరం శ్రీ కనకరావు దళంవారిచే పల్నాటి యుద్ధం బుర్రకథ చెప్పబడింది. (వి. వి.)

విజయనగరంలో

విజయనగరం కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రకాశం పార్కులో బహిరంగసభ జరిగింది. సభకు పార్టీ కార్యదర్శి శ్రీ డి. మృత్యుంజయం యన్ అధ్యక్షులు శ్రీ ఎ. బాలస్వామి సర్పంచ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి, శ్రీ ముత్యాలరెడ్డి (అడ్వకేట్) ప్రభృతులు పాక్ దురాక్రమణను విరుచుకూ ఖండిస్తూ, మన వీర సైనికులకు సభినందిస్తూ, మాట్లాడారు.

ఈ ఊరేగింపు వసంతరితో ఎన్నడు కనివిని ఎరుగనంత పెద్ద ఎత్తున జరిగింది. వేలకొద్దుగా రక్తదానం యివ్వడానికి తమ తమ పేరు పుత్పహంగా వ్రాయించుకొన్నారు. చిన్న పిల్లలతోసహా కనీసం ఒక దళమంది రక్తదాన తీసుకోండి అని చేరదగ్గరకు వచ్చినారు.

"మీరు చిన్నపిల్లలు రక్తం తీసుకోవడం" అంటే చాల దారుణమనుకొంటాం. మళ్ళీ తిరిగి వచ్చి డబ్బు అయినా తీసుకోండి అనికోరారు. మొత్తం సగము వాగ్దానము ఇంచుమించు పదహారువేల రూపాయలకు వాగ్దానం వచ్చింది. రక్తదానం చేయువారు వందమంది దాక పేర్లు వ్రాయించారు.

కాలేజి నుండి రెండువేల రూపాయలు

(మిగత 3 వ పేజీలో)

సనత్‌నగర్‌లోని ఇంజనీరింగ్ కార్మికుల, యజమానుల ముందంజ

హైదరాబాద్, సెప్టెంబరు 15

